కాంగ్రెస్, బీజేపీ ఝూటా పార్టీలు

ఇబ్రహీంపట్నం: వర్షకొండలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, పక్కన ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 : కాంగ్రెస్, బీజేపీ ఝూటా పార్టీలని నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని వర్షకొండ, వేముల కుర్తి, గోదూరు గ్రామాల్లో శుక్రవారం ఆయన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లతో కలిసి ప్రచారం నిర్వహించారు. కాగా, వర్షకొండ గ్రామానికి చెందిన చిన్నరాజన్న బాజిరెడ్డి గోవర్ధన్‌కు నాగలి బహూకరించి, శాలువాతో సత్కరించారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ, రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల పేరుతో ఝూటా మాటలు చెప్పి, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి డిసెంబర్ 9న రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చారని, మళ్లీ ఆగస్టు 15లోగా రుణ మాఫీ చేస్తానని అబద్ధాలు చెబుతున్నాడన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ అర్వింద్ చేసిదేమి లేదన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేశానని ప్రగల్భాలు పలుకుతున్న అర్వింద్ ఎక్కడ ఏర్పాటు చేశారో చెప్పాలన్నారు. గతంలో పసుపు బోర్డు, షుగర్ ఫ్యాక్టరీ పేరుతో ఓట్లు దండుకున్నాడని, ఇప్పుడు మోదీ, రాముడు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. అర్వింద్ ఐదేళ్లలో పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్క పని అయినా చేశాడా అని ప్రశ్నించారు.? ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఐదేళ్లలో చేసిన పనులెంటో ప్రజలకు చెప్పాలన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ భీమేశ్వరీ, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, నాయకులు జాజాల జగన్‌రావు, నేమూరి సత్యనారాయణ, మామిడి చిన్నారెడ్డి, తీగల రవీందర్‌రెడ్డి, ఏలేటి శ్రీనివాస్‌రెడ్డి, విక్రమ్ రెడ్డి, రెబ్బటి రాజేందర్, జిల్లాల పవన్, గోపీ, తుక్కారాం, చిన్నరాజన్న, సున్నం సత్యం, గుంటి దేవయ్య, శివరాజం, వినోద్, తిరుపతిరెడ్డి, పురుషోత్తం, శ్రీనివాస్, వెంకటస్వామి, నేమూరి నరేశ్, జగన్, భూమేశ్‌రెడ్డి, సంగం సాగర్, శేఖర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: వర్షకొండలో సమావేశానికి హాజరైన మహిళలు

ప్రజా సంక్షేమానికి పాటుపడే వారినే ఆదరించాలి

మారుతీనగర్/మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా సంక్షేమం కోసం పాటు పడే వారినే ప్రజలు ఆదరించాలని నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని బస్ డిపో, చావిడి చౌరస్తా, గోల్‌హనుమాన్, అయ్యప్ప ఆలయంతో పాటు మెట్‌పల్లి మండలం బండలింగాపూర్‌లో శుక్రవారం రాత్రి ఆయన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, మరోసారి ఆ పార్టీ నాయకుల మాయమాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ఎంపీ అర్వింద్ గత ఎన్నికల్లో ఇచ్చిన పసుపు బోర్డు ఏర్పాటు, ముత్యం పేట చక్కెర కర్మాగారం పునఃప్రారంభం హామీలను గాలికొదిలేశారని ఆరోపించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిందన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, ప్రజలు మరోసారి కాంగ్రెస్‌ను నమ్మి మోసపోద్దన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, ఎంపీ అర్వింద్ ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారం

బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- దొంగ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సారంగాపూర్, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కోరారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి–సారంగాపూర్ అటవీ ప్రాంతంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు ఆయన వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీ ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బీఆర్ఎస్‌కే ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ప్రస్తుతం పథకాలు రాక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పెట్టుబడి సాయం పెంచుతామని, పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే కరువు కూడా తెచ్చిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అని తెలిపారు. ఢిల్లీలో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం ఉంటేనే మన నిధులు, మన హక్కులు మనకు దక్కుతాయన్నారు. మతాల పేరుతో రాజకీయాలు చేయడం బీజేపీ వంతన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి, నాయకులు జోగినిపెల్లి సుధాకర్ రావు, భుక్యా సంతోష్, మరికంటి మల్లేశం, కంచర్ల చిన్నరాజం, సాంబారి గంగాధర్, బైరవేని మహేశ్, మ్యాకల శేఖర్, రమేశ్, ఉపేందర్, భీమ నర్సు, అంజన్న, నరేశ్, చిన్నరాజం, శేఖర్, లక్ష్మీరాజం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

- బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

రాయికల్, ఏప్రిల్ 26: కాంగ్రెస్, బీజేపీ మాటలను ప్రజలు నమ్మి మరోసారి మోసపోవద్దని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సూచించారు. రాయికల్ మండలం మైతాపూర్, చర్లకొండాపూర్, ఇటిక్యాల గ్రామాల్లో శుక్రవారం ఆమె మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డితో కలిసి నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధి హామీ పని పదేశాలకు వెళ్లి కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు గన్నె రాజిరెడ్డి, ఉదయ్ శ్రీ, నాయకులు గంగారెడ్డి, దేవుని రవి, వెల్మల ప్రతాప్ రెడ్డి, సాయి రెడ్డి, కడర్లాళ్ల చంద్రశేఖర్, లావణ్య–వేణు, శ్రీధర్ రెడ్డి, కొల్లూరి వేణు, జోగినపెల్లి తిరుపతి, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, గంగుల శ్రీనివాస్, గంగాధర్, గంప ఆనందం, శ్రీధర్, డాక్టర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపాలి



మల్యాల: మద్దుట్లలో దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- ఎంపీగా బండి సంజయ్ కరీంనగర్‌కు చేసిందేమీ లేదు
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల, ఏప్రిల్ 26: పార్లమెంట్‌లో ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుక అయిన వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, హిమ్మత్‌రావుపేట మాజీ సర్పంచ్ పునగోటి కృష్ణారావు, గడ్డం లక్ష్మారెడ్డి, కాయిత రాజు, కొత్తూరి స్వామి, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌తోనే అభివృద్ధి సాధ్యం

మల్యాల, ఏప్రిల్ 26: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌తోనే సాధ్యమని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో శుక్రవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ, ఈ ప్రాంత సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా పార్లమెంట్‌లో వినోద్ కుమార్ ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను, ఉపాధిహామీ పనులు జరిగే చోట కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నూకపల్లి సహకార సంఘ అధ్యక్షుడు బోయినపల్లి మధుసుదన్‌రావు, నాయకులు వరుణ్‌రావ్, మనోజ్‌కుమార్, ఆశిరెడ్డి, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన ఉండాలి

- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, ఏప్రిల్ 26: సెక్టోరల్ అధికారులకు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఎన్నికల సెక్టోరల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సెక్టోరల్ అధికారికి ఎన్నికలకు సంబంధించిన విధులు తెలిసి ఉండాలని, గైడ్‌లైన్స్ చదవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, సీసీ కెమెరాలను పరిశీలించాలన్నారు. ఉదయం పూట ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ, సెక్టోరల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని, అన్ని సౌకర్యాలు ఉన్నట్లు సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి శిక్షణ కార్యక్రమంలో పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రెండో విడుత ర్యాండమైజేషన్ పూర్తి

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండో విడుత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండో విడుత ర్యాండమైజేషన్ నిర్వహించారు. జిల్లా పరిధిలోని 930 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యయ పరిశీలకుడు డీఎం నింజే, అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్‌కుమార్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

పసుపు క్వింటాల్ @ రూ.16,288

మెట్‌పల్లి, ఏప్రిల్ 26: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం పసుపు కాడి రకం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 16,288, కనిష్ఠంగా రూ. 9,012, పసుపు గోళ క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 15,011, కనిష్ఠంగా రూ. 9,226, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 13,336, కనిష్ఠంగా రూ. 11,589 పలికింది. ఇప్పటి వరకు మార్కెట్‌లో 27943 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 26: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన ముదాం గంగాధర్(38) కోరుట్ల పశువైద్య శాలలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఎలక్ట్రిక్ స్కూటీపై మెట్‌పల్లి పట్టణానికి వెళ్తున్నాడు. వీఆర్ఎం గార్డెన్ సమీపంలో ఓ ఆటోను తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం

పెగడపల్లి :దోమలకుంటలో ప్రచారం చేస్తున్న కొప్పుల కూతురు నందిని, బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి, ఏప్రిల్ 26: మండలంలోని ఆరెపెల్లి గ్రామంలో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని శివాలయంలో కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలవాలని ఆకాంక్షిస్తూ పూజలు చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, రైతు నాయకుడు సొల్ల భీమయ్య, వైస్ ఎంపీపీ గడ్డం మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొగిలి శేఖర్, ఎంపీటీసీ రవిత, తిరుపతి, బాలరాజు పాల్గొన్నారు.

పెగడపల్లి, ఏప్రిల్ 26: దోమలకుంట గ్రామంలో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఆయన కూతురు నందిని పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, మంత్రిగా కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, బొమ్మెన స్వామి, కాశెట్టి సత్తయ్య, శ్రీనివాస్, తిరుపతినాయక్, నాగుల రాజశేఖర్, అందె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఆలయ నిర్మాణానికి ఎన్ఆర్ఐ చేయూత

సారంగాపూర్, ఏప్రిల్ 26: బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో గణపతి ఆలయ నిర్మాణానికి దన్నపునేని సజిత్‌రావు–కళ్యాణి దంపతులు (ఎన్ఆర్ఐ) రూ. 12 లక్షలు అందజేశారు. కాగా, ఆలయ నిర్మాణానికి శుక్రవారం నాయకులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్ యాదవ్, గట్ట రాజేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ప్రభాకర్, నాయకులు పూడూరి రమేశ్, మ్యాడ జనార్దన్, రమేశ్, రాజన్న, రాజేశం, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీఆర్డీవో సంపత్‌రావు

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 26: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డీఆర్డీవో సంపత్ రావు నిర్వాహకులకు సూచించారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్, దరూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ, జిల్లాలో ఐకేపీ ఆధ్వర్యంలో 137 కేంద్రాలు ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు 1.63 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారం, విద్యాసాగర్, వీవోఏలు, కమిటీ సభ్యులు, రైతులు, కేంద్రాల నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల, ఏప్రిల్ 26: జిల్లా కేంద్రంలోని బీడీ కంపెనీలో బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డేకు సంబంధించిన పోస్టర్‌ను బీడీ కార్మికులు, ప్యాకర్లు, టేకేదార్లు, బట్టివాలాలు శుక్రవారం ఆవిష్కరించారు. బీడీ కార్మికుల సంఘం నాయకులు ఎండీ ముక్రం, రాజేందర్, గణేశ్, రాధాకిషన్, రఘు, సత్యం, కిరణ్, అల్తాఫ్, గాంధీ, రమ, లలిత, ఉమ, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, ఏప్రిల్ 26: మేడే వేడుకలకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు కోరారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆయన మున్సిపల్ కార్మికులతో కలిసి మేడే వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. హమాలీ, మున్సిపల్, బీడీ వర్కర్స్ సంఘం ప్రతినిధులు వంశీ, చాంద్ పాషా, గంగారం, రవి , శ్రీనివాస్ , సాయిలు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే

పెగడపల్లి, ఏప్రిల్ 26: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు రమ, శ్రీదేవి, వనజ, సుజాత, భాగ్యమణి, ఆయాలు పాల్గొన్నారు.

మడేలేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, నాయకులు

సారంగాపూర్, ఏప్రిల్ 26: బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి శివారులో నిర్మించిన మడేలేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, ఎంపీటీసీ ఎడ్ల సృజన, యూత్ మండలాధ్యక్షుడు గాజర్ల రాంచంద్రం గౌడ్, నాయకులు సుశిన్, మెరుగు రాజేశం, గంగన్న, రవి, రవిగౌడ్, సుధాకర్, శ్రీచైతన్య రజక సేవా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

దుంపేటలో అడ్మిషన్ తీసుకుంటున్న ఎంఈవో ఆనందరావు

కథలాపూర్, ఏప్రిల్ 26: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యనందిస్తున్నామని, పిల్లలను చేర్పించాలని ఎంఈవో ఆనందరావు తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా దుంపేట గ్రామంలో శుక్రవారం ఆయన ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అర్జున్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ముజాహత్, కృష్ణారావు, పరమేశ్వర్, విష్ణు, రవి, జగన్, నజీర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు మమత, జల, సుప్రియ, కవిత, ఉపాధ్యాయులు హరిప్రసాద్, స్వరూప, కృష్ణ, పరంధాం, దుర్గాప్రసాద్, నిర్మల, పద్మలత, సులేమాన్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నియామకం

రాయికల్, ఏప్రిల్ 26: రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన జోగినిపెల్లి తిరుపతి గౌడ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు సత్కారం

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 26: పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో గతంలో ప్రొఫెసర్‌గా పని చేసిన డాక్టర్ మాపర్ల వెంకటరమణ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా పని చేస్తున్నారు. కాగా, ఆయన ఈనెల 30న ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా శుక్రవారం పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఆత్మీయ సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, డాక్టర్ వెంకటరమణ 31 సంవత్సరాల పాటు యూనివర్సిటీలో వివిధ హోదాల్లో సేవలందించారన్నారు. అనంతరం రిజిస్ట్రార్ దంపతులకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ భారత్ నారాయణభట్, ఏవో దేవయ్య, అసిస్టెంట్ కంట్రోలర్ పురుషోత్తం, ప్రొఫెసర్ జాన్సీరాణి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ శ్రీలత, పద్మజ, రజినీకాంత్, ఆర్ఏఆర్ఎస్, అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కళాశాలల టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

మేడిపల్లి, ఏప్రిల్ 26: ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీధర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, ఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు. అలాగే, భీమారంలోని ప్రాథమిక హెల్త్ సెంటర్‌ను డిప్యూటీ డీఎంహెచ్